Pithapur Rajah's Government College (A)

# *e*-MAGAZINE

## 2023


**PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE AUTONOMOUS**

*Rajaram Mohan Roy Road,*
*Kakinada, East Godavari*
*Andhra Pradesh 533 001, INDIA.*
*Tel. 0884-2387888 Fax : 0884-2379480*
E-mail : kakinada.jkc@gmail.com Website : www.prgc.ac.in

# Contents

Page No

Principal's Message ........ 3
Message from the Editorial Board ........ 4
గురువుకూడా రైతే ........ 5
కెరటం నాకు ఆదర్శం ........ 6
జ్ఞాన కిరణం........ 7
నా రాక్షస ప్రేమ ........ 8
ఓ భారతీయుడా నీ కులం ఏమిటి........ 9
పూజిత-నా జీవిత పరిపూర్ణత ........ 11
మగువ........ 13
లోకం తీరు........ 14
మనసారిక ........ 15
ఆమెను చూస్తుంటే... ........ 16
అమాయకపు తల్లి- వృద్ధాశ్రమం........ 17
దేవునిపై నమ్మకం........ 19
స్వాతిముత్యం - వెలకట్టలేని ఓ ఆణిముత్యం........ 20
బలం లేదు కానీ బాధ్యతలు ఎన్నో.... ........ 21
నేటి సమాజం........ 23
అమ్మ........ 24
ఆస్ట్రోనమర్........ 25
అక్షరం బ్రతకాలి ........ 26
అద్భుత స్థాపన మా కళాశాల ........ 28
"శ్రీశ్రీ" కవిత్వ చమత్కారం - సంస్కారం ........ 30

**Send your articles to mail id. collegemagazineprgc23@gmail.com**

# Principal's Message

Dear Students and Staff,

I am happy to share with you all our College Magazine. This magazine serves as a platform to showcase the creative talents and intellectual prowess of our students and staff, and I must say, it is a true testament to the incredible potential that exists within our college community.

As I perused the pages of this magazine, I was captivated by the depth and diversity of the articles contributed by our talented individuals. Each piece reflects a unique perspective and demonstrates the remarkable creative abilities of our students.

I would like to extend my deepest appreciation to all the contributors whose dedication and commitment to excellence are truly commendable. Your contributions have not only enriched the magazine but also inspired others to explore their own creative talents. I encourage each and every one of you to continue nurturing your abilities and sharing your unique perspectives with the world.

May this year be filled with endless opportunities for growth, learning, and success. Let us embrace every challenge with determination, and let our collective efforts continue to shape the future of our college.

Once again, congratulations to all the contributors, and my sincerest appreciation for for the editorial board. I eagerly look forward to witnessing the continued success and achievements of our college community.

Wishing you all the best of luck.

Warm regards,

Dr. B V Tirupanyam

Principal,
P.R. Government Degree College

# Message from the Editorial Board

Dear readers,

We are happy to present our college magazine- 2023. As the editorial board, we have worked hard for the collection of articles, essays, and creative works that capture the essence of our college community.

Our contributors have poured their hearts and souls into each piece, and we are proud to showcase their talent and dedication.

We hope that this magazine will serve as a source of inspiration for our students and faculty to engage more deeply with the world around them.

The college magazine committee has recently made a momentous decision to bring out this magazine on a bimonthly basis. The upcoming issues are sure to be eagerly anticipated by students, faculty, and staff alike.

Thank you for reading, and we look forward to your feedback.

Sincerely,

The Editorial Board

Sri B. AHMAD ALI BABA Lecturer in Zoology Convener

Sri P.V. KRISHNA RAO HOD, ENGLISH Co-Convener

Dr. P.HARI RAM PRASAD Lec. In-Charge Hindi Member

Sri. P. V. V. SATYANARAYANA Lec. In-Charge Political Science Member

Smt. N. SUJATHA, Lecturer in Charge, in Telugu

## గురువుకూడా రైతే

ఆయన అజ్ఞానం అనే పొలంలో
జ్ఞాన విత్తు నాటే రైతు
మొక్కై మొలిచి తరగతులు పెరుగుతుంటే
చూసి గర్వించే రైతు
చెడు మార్గ చీడ నివారణకై
విశ్వప్రయత్నాలు, ప్రయోగాలు చేసే రైతు
వంకరకొమ్ముల్లాంటి కొమ్మలను
సమయస్ఫూర్తితో కత్తిరించే రైతు
లాభం వచ్చినా రాకున్నా
అంధకారంలో చిరుదీపం వెలిగించడమే
బాధ్యతగా భావించే గురువు
గురువుకూడా ఒక రైతే

వై. ధనేశ్వరి
ఎమ్మెసి జువాలజి, మొదటి సంవత్సరం

## కెరటం నాకు ఆదర్శం

నిరంతరం వెలిగే సూర్యుని చూసి చీకటి
భయపడుతుంది
నిరంతరం శ్రమించే వ్యక్తిని చూసి ఓటమి
భయపడుతుంది
కెరటం నాకు ఆదర్శం
పడుతున్నందుకు కాదు పడినా లేచినందుకు
ఓటమి అనేది విజయానికి ఒక రహదారి.

ప్రయత్నం చేసి ఓడిపోకానీ
ప్రయత్నం చేయడంలో మాత్రం
ఓడిపోవద్దు
శ్రమ నీ ఆయుధమైతే విజయం
నీ బానిస అవుతుంది
నిన్నటి ఓటమితో నిలిచిపోతే
నీలో సత్తా ఇంతే అని కృంగిపోతే
రేపనే ఆశను నువ్వుమర్చిపోతే
చరిత్రనిర్మాణం అయ్యేది ఎప్పుడు
సందేశంలో నీ బ్రతుకును నిలిపేది ఎప్పుడు

పోలిశెట్టి దివ్యకీర్తి
బిఎ (ఇ ఇ పి)
తెలుగు విభాగం

## జ్ఞాన కిరణం

ఆమె ఒక  జ్ఞాన కిరణం
పుస్తకాన్ని అద్దంలా విద్యార్థి ముందుపెట్టి
భవిష్యత్తును చూపెడుతుంది
ఆమె తిట్టినా, కోపగించుకొన్నా
ఎందుకోసం, విద్యార్థి భవితకోసమే
టన వ్యక్తిత్వపు పువ్వులను పిల్లలపై విసురుతూ
అవి ఎప్పటికీ పరిమళిస్తూ ఉండేలా చేస్తుంది.
అమ్మ అద్దంలో చందమామను చూపెడితే
ఆమె పుస్తకంలో అందమైన భవితను చూపిస్తుంది
గురువు అంటే అక్షరాలను దిద్దించడమే కాదు
జీవితాలను కూడా తీర్చిదిద్దాలి
గురువు అభినందన అసాధారణ ప్రేమ
గురువు చల్లని దీవెన విజయాలకు నిచ్చెన
ఉపాధ్యాయులు పాఠ్యాంస బోధకులే కాదు
సమాజ నిర్ధేశకులు కూడా అభివృద్ధి పథ నిర్ధేశకులు కూడా
అందుకే గురువు అంటే ఓ ఆశా కిరణం
వారి బోధన చైతన్యానికి ఆవిర్భావం
వారి వట వృక్షపు నీడలో విద్యార్థి జీవితం
సత్యం శివం, సుందరం

అందుకే ఉపాధ్యాయులు జ్ఞానకిరణాలు

వి. ప్రిసిల్లా జాస్మిన్,
మొదటి బి.ఎ. హెచ్ ఇ జె

## నా రాక్షస ప్రేమ

నువ్వు నవ్వుతుంటే ఓర్వలేక ఏడిపించే
రాక్షసుడిని నేనే
నలుగురిలో నువ్వుంటే నిన్ను ఏకాకిని చేసే
రాక్షసుడిని నేనే
నిన్ను కవ్వించి నవ్వించి నీ మోముపై చిరునవ్వును తెప్పించే
రాక్షసుడిని నేనే
నీ కష్టకాలంలో నీకు తోడుండి నీకు అభయమిచ్చే
రాక్షసుడిని నేనే
నీలో ఉన్న భయాలను దూరం చేసి నీలో ధైర్యం నింపే
రాక్షసుడిని నేనే
నీ ఒంటరి సమయంలో నీ చుట్టూ అలుముకున్న చీకటిని తొలగించే
రాక్షసుడిని నేనే
నీకు బాధ కలిగితే ఆ బాధలను దూరం చేసే
రాక్షసుడిని నేనే
నీకు ఆకలివేస్తే నీకు గోరుముద్దలు తినిపించే
రాక్షసుడిని నేనే

అవును నేను రాక్షసుడిని
నా ఒంటరి జీవితంలో దేవతలా నువ్వు
వచ్చావు. కష్టమైనా నష్టమైనా
బాధ అయినా సంతోషమైనా, నాకు
సిరిసంపదలు కలిగి ఉన్నా లేకపోయినా
నిన్ను వదలను విడువను

శీలం రమేష్
మొదటి బిఎ (ఇ.ఇ.పి), తెలుగు విభాగం

# ఓ భారతీయుడా నీ కులం ఏమిటి

నేను చాలా సిగ్గుపడుతున్నాను ఒక భారతీయుడిగా పుట్టినందుకు

CASTE (community) ఏదైనా పని చేయాలంటే కులం అడుగుతారు,ఒక కొత్త చోటుకు వస్తే కులం అడుగుతారు, చదువుకోవాలంటే కులం అడుగుతారు, ఒక మనిషి మనిషిగా జీవించడానికి కులం అడుగుతారు, ఒక వ్యక్తిని ఇష్టపడితే కులం అడుగుతారు.

ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎంత చదువుకున్నా,నిన్ను ఈ కుల వ్యవస్థ వదలడం లేదంటే. ఒకటి నువ్వు అసమర్థుడివై ఉండాలి,లేదా ఎంత చదువుకున్న నీలో ఆ మూర్ఖత్వం నిన్ను వదిలి పోకుండా అన్న ఉండాలి.

ఆరోజు తక్కువ కులంలో పుట్టిన అంబేద్కర్ నాకెందుకు అని వదిలేస్తే ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం మనకు ఉండేది కాదు.

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యం నాదెళ్ల,యూకే ప్రైమ్ మినిస్టర్ రిషి సనక్ వీళ్ళ గురించి అంతర్జాలంలో శోధిస్తున్నప్పుడు మనకి తెలియకుండానే సూచనల్లో కులం అని వస్తుంది. అంతర్జాలం కూడా భారతీయుల మస్తిష్కంలోని ఆలోచన వేస్తుంది.

తొలి ప్రయత్నంలోనే అంగారకుడి కక్ష్యలోకి మంగళయాన్ ఉపగ్రహాన్ని పంపిన తొలి దేశంగా భారతదేశం నిలిచింది .ఇంతటి ఘన విజయాన్ని సాధించిన తర్వాత మన భారతీయుడు అనకుండా మన కులం వాడేనా అడిగే మనుషుల మధ్య బ్రతుకుచున్నాము.

ఇక్కడ ప్రపంచ పటంలో నా దేశ ఖ్యాతిని పెంచారని ఆనందపడాలో,లేక ఆ ఖ్యాతిని తీసుకు వచ్చిన వారిని కులం పేరుతో వేరు చేస్తున్నందుకు బాధపడాలో తెలియడం లేదు.

కానీ నా దేశ ప్రజలు అమాయకులు ఎందుకంటే 21వ శతాబ్దంలో కూడా దేశ ఖ్యాతిని కాకుండా కులం కొరకు ఆరాటపడుతున్న ప్రజల్ని ఇంకేమన్నారు తెలియడం లేదు.

ప్రపంచ దేశాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని,ఆర్థిక అభివృద్ధిని, పెంపొందించుకోవడంలో పరుగులు పెడుతుంటే,కానీ నాతోటి భారతీయులు కులం కొరకు చేసే పరువు హత్యలకై పరుగులు పెడుతున్నారు.

200 సంవత్సరాలు బానిసగా నువ్వు బ్రతికినప్పుడు నీ కొరకు స్వతంత్రం తెచ్చిన వారి కులం నువ్వు అడిగావా, నీవు తినే తిండి గింజలు పండించిన వాడి కులం అడిగావా, ఎముకలను కొరికే చలిలో నీవు వేసుకున్న వస్త్రం అలిన వాడి కులం అడిగావా, ఏదన్నా ఆపద వస్తే నిన్ను ఆదుకునే వాడిని కులం అడిగావా, నీకు అవసరం ఉన్నంతవరకు నీకు కులంతో పనిలేదు నీ అవసరం తీరిన తర్వాత నీకు కులమే ముఖ్యం.

ఇప్పటికి మనం ఏమి చేయలేము,కానీ మన తర్వాత తరాల వారికి ఈ కులగజ్జి దూరంగా ఉండాలని కోరుకోవడం తప్ప.

చివరిగా 140 కోట్లు జనాభా ఉన్నా నా దేశంలో ఒక మనిషిని కులంతోను వర్ణంతో కాకుండా , గుణంతోనూ అతనికున్న జ్ఞానంతోను గుర్తిస్తారో ఆరోజు ప్రపంచ పటంలో నా దేశం అగ్రస్థానంలో నిలుస్తుంది చిరస్థాయిగా.....

నా మాటగా కులం కులం అని తిరిగేవాడు కుదురు లేకుండా పోతాడు......

జై హింద్. కుల రహిత దేశం కై పరితపిస్తున్న ఒక భారతీయుడు –

శీలం రమేష్
మొదటి బిఎ (ఇ.ఇ.పి)
తెలుగు విభాగం

## పూజిత-నా జీవిత పరిపూర్ణత

ఓ పూజిత!
నువ్వు ఇంద్రలోకం నుండి దిగివచ్చిన నా దేవత
ఆ దేవతలు సైతం రుచించని నా మధురామృత
నీకే ఇస్త నా జీవితంలో మొదటి ప్రాధాన్యత
ఎందుకో తెలియదు కానీ
నీపై నాకు అంతులేనంత ఆప్యాయత
నీవే నా జీవిత ప్రత్యేకత

నీ ప్రేమకోసం నీపై నేను చూపించిన ప్రేమ కొండంత
దయలేదా నీకు! కనీసం నాపై ప్రేమచూపించు పూసంత
కానీ ప్రపంచమంతా చూపిద్దాం మన ప్రేమ పడునంతా
ఈ అందమైన లోకంలో అంతులేని ఆనందం
ఆ ఆనందం ఆకాశాన్ని మీటేలా అబ్బురపరచింది
ఎవరో కాదు నా ప్రియమైన ప్రేయసి

నా ప్రేయసిని పలుకరించమని చెప్పింది నా కవిత
నా కవిత కోసం ఎదురుచూస్తుంది నా పనిత
నా జీవితం దివ్యకాంతులతో నిండాలని- కోరుకునే ఒక కాంత
కోరమండల్ తీరంలో కోటి ఆశలతో నీకోసం ఎదురుచూస్తా
కొంకణ్ తీరంలో నువ్వుకోరుకున్నవన్నీ కొనిపెడతా

మలబార్ తీరంలో నిన్ను మనువాడబోయే కార్యక్రమాన్ని చేపడతా
ఉత్కల్ తీరంలో నిన్ను ఊహకు మించిన ఊసులతో ఉర్రూతలూగిస్తా
సర్కార్ తీరంలో సంధ్యాసమయాన సంగీతంతో కూడిన
సంకీర్తనలను నీతో స్వరకల్పిస్తా

అజంతా చిత్రాలలో నీచిత్రం కూడ ఒకటి దాగి ఉందని నిరూపిస్తా
ఎల్లోరా శిల్పాలలో నిన్ను పోలి ఉన్న శిల్పాలు
ఎన్నో ఉన్నాయని ఈ ప్రపంచమంతా చాటిచెప్తా

రెండుదేశాలను వేరుచేసే జలసంధులు ఉన్నాయి ఏమో కానీ
మన ఇద్దరిని విడదీసే ఒక జీవగ్రంధి లేదు అని రుజువుచేస్తా

సిహెచ్. శివరాం
మొదటి ఎమ్మెస్సి ఎనలిటికల్ సైన్స్

## మగువ

నాన్న నెత్తుటి తోడుతో పిండమై ఉద్భవించాను
తప్పటడుగులు వేసే వేళ అన్న వేలు అడుగులు వేయించింది.
తిండి తినను అని మారం చేస్తే మేనమావ మేకపిల్ల అవతారమై అన్నం తినిపించాడు.
తిరణాలు, తీర్థాలు వద్దని నాన్న పై అలిగి కూర్చుంటే....
చిన్నాన్న, పెద్దనాన్నలతో విహరిస్తుంటే కొత్త ప్రపంచంలోకి వెళ్ళినట్టుండేది...
పెళ్ళికూతురై ఉంటే పెళ్ళి పందిరై నిలబడే అన్నదమ్ములు.....
ఏడు జన్మలలో తోడున్నా.. లేకున్నా... ప్రతి అడుగులోనూ నీకై నేనున్నా అనే అర్థభాగం (భర్త)
తప్పొప్పులను మందలించే మావగారు, తాతగారు....
అత్తపై మమకారాన్ని కురుపించే అల్లుడు......
చివరికి తల కొరివి పెట్టే కొడుకుగా....
ప్రతీ అడుగులోనూ మగువకు ....
మడుగులు వత్తే ఆ మగాడి చేయి జీవితకాలం తోడుంటే

ప్రతి మగువ ఆదిపరాశక్తే....

వై. ధనేశ్వరి
ఎమ్మెసి జువాలజి, మొదటి సంవత్సరం

## లోకం తీరు

చిన్న వాడి మనస్సును చెదరగొట్టిన లోకం
మంచిగా ఉంటూ ముంచేసె లోకం
అవసరానికి అందలాన్ని ఎక్కించేవారు కొందరు
అదే అవసరం తీరాక అధఃపాతాళానికి తోసేవారు
మరి కొందరు
తేనె పూసిన కత్తులు వంటి తియ్యని మాటలతో
వెన్నుపోటు పొడిచేవారు కొందరు
అడుగు అడుగునా ఇలాంటి మాటలు ఎన్నో
ఎన్నెన్నో
దేనినీ నమ్మకు మిత్రమా
ధైర్యాన్ని వదలకు నేస్తమా
ఈ మాటలు మాయాజాలంలో పడినవాడు
పైకి రాలేదు ఏనాడు
ఎదిరించి నిలబడు నేడు
లేకుంటే ఎగతాళి చేస్తుంది చూడు.

P. Sunil
3rd M.P.C EM

## మనసారిక

ఓ సారిక
నా ప్రియమైన బాలిక
నా మనస్సును హత్తుకొనే హారిక
నీవే నా జీవన జ్యోతిక
నాతో రోజంతా గొడవ పడే గోపిక
నువ్వు ఒక దయలేని దీపిక
ఇంకా నీతో గొడావ పడే అంతలేదు తీరిక
ఇప్పటికే నశించిపోయింది నాలో ఓపిక
నన్ను అస్తమానం తిట్టకు ఊరిక
నాకు ఏ ఆలోచన కూడా కనీసం రాదిక
చాలులే నా పై ప్రతాపం ఆపిక
సరేలే నా పక్షాన నువ్వు చీరిక
చివరకు మిగిలింది మన ఇద్దరి కలయిక
మనకు కూతురు పుడితే పెడదాం పేరు వామిక
ఇదే నా ఆఖరి ఖోరిక
ఇది చదివాక తిట్టమాకు నన్నిక

సిహెచ్. శివరాం
మొదటి ఎమ్మెస్సి ఎనలిటికల్ సైన్స్

## ఆమెను చూస్తుంటే...

మంచు తునకలు ఏరి చెవి పోగులుగా పెట్టినట్లుంది. ఆమె నవ్వులో....

సానంబెట్టిన వజ్రాల కాంతి పలకరిస్తుంది.
ఆమె జడ కదిలే జలపాతాన్ని తలపిస్తుంది.
ఆమె చేతి గాజుల సవ్వడి....
తుమ్మెద పెదవిపై నవ్వుల రాగం పలికిస్తుంది.

ఆమె కాలి పట్టీ...... చినుకు మువ్వల హరివిల్లు దారాలు.....
ఆమె కళ్ళ కాటుక వర్షించే నల్లని మేఘం.
ఆమె కోపం.......
మిట్ట మధ్యాహ్నపు వేళ ఏర్పడే ఎండమావి.
ఆమె చుట్టిన కోక నీలాకాశం.

ఆమె నీలాకాశంలో నెలవంక

వై. ధనేశ్వరి
ఎమ్మెసి జువాలజి, మొదటి సంవత్సరం

## అమాయకపు తల్లి- వృద్ధాశ్రమం

గోరుముద్దులు తినిపిస్తున్నప్పుడు గుండెలకు హత్తుకున్నప్పుడు
నీ కొడుకు గుండెల మీదే తన్నుతాడని గుర్తించలేకపోయావు.

తడబడు అడుగులకు
తోడైన చేతి కర్రకు
వృద్ధాశ్రయమే ఆశ్రయం అవుతుందని ఊహించలేకపోయావు

లాలీ లాలీ అని లాలించి జోల పోసిన తల్లి
నీ ఆశలు ఆవిరై కన్నీరై కరిగిపోతున్నాయి..

మళ్లీ వస్తాను అన్న కొడుకు
వదిలేసి వెళ్లాడు అనుకుంటున్నావు .
వదిలించుకుని వెళ్ళాడు అని
తెలుసుకోలేకపోతున్నావు.

ఆస్తులు ఇచ్చి పాస్తులు ఇచ్చి అంతులేని ప్రేమ పంచి
చివరికి ఒంటరిగా మిగిలిపోయావ్.

మట్టి కలుషితమైంది
నీరు కలుషితం అయింది
గాలి కలుషితమైంది
మనిషి ప్రేమ
మరుగున పడింది.

తల్లి నీ మాతృత్వం మాత్రం స్వచ్ఛంగా మిగిలిపోయింది.

కోరి కోరి డొక్కలు చించుకొని
పేగులు తెంచుకొని

కొరకరాలాడిపోయిన
తల్లి
నీకు నీ కొడుకు ప్రేమ కరువైంది
తల్లి బరువయ్యింది.

కనీ పెంచి ఊపిరి మొదలు సమస్తం అంకితమిచ్చి ..
కన్న పేగు ప్రేమ పోరులో గెలిచావు ...
కానీ కొడుకు ప్రేమ పొందడంలో ఓడిపోయావు..

చివరికి దగా చేయబడ్డ అమ్మ తనంతో
వృద్ధాశ్రమానికి అంకితం అయ్యావ్.

అమ్మకు జోహార్లు.

P.sunil

3rd M.P.C EM

## దేవునిపై నమ్మకం

ఒకఊరిలో సంజయ్ అనే ఒక అనాధ ఉంటాడు. అతనికి పన్నెండు సంవత్సరాల వయస్సు. ఆ అబ్బాయికి కథలు రాయడం చాలా ఇష్టం. కానీ ఆ అబ్బాయి కథలు ఎవరికి నచ్చరు. ఐతే ఆ కుర్రాడికి దేవుడిపై నమ్మకం ఉండదు. స్కూల్ లో కథల పోటిలు పెట్టారు. ఈ అబ్బాయికి ఒక్కసారి కూడా ప్రైజ్ రాదు. సంజయ్ స్నేహితురాలైన స్పందన "బాధపడకు దేవుడిని కోరుకో దేవుడు చాలా శక్తివంతుడు నువ్వు ఏది అడిగినా నీకు ఇస్తాడు" అంటుంది. దానికి సంజయ్ వెటకారంగా "దేవుడా! అసలు ఉన్నాడా ఉంటే మా అమ్మనాన్నలను నాకు తిరిగి ఇమ్మను" అంటాడు. అప్పుడు స్పందన ఒక దేవుడి చిన్నబొమ్మను ఇస్తుంది. వద్దు అంటాడు. నీకు నామీద ఇష్టం ఉంటే తీసుకో అంటుంది. తరువాత హాస్టల్లో సంజయ్ రేపు ఎలాగైనా కథ రాయాలి ఎలాగైనా నేనే గెలవాలి అనుకొంటాడు. ఉదయం స్నేహితురాలు చెప్పిన మాటలు గుర్తుకొస్తాయి. స్పందన ఇచ్చిన బొమ్మను చూస్తూ దేవుడిని కోరుకుంటాడు. మరుసటిరోజున లేచి స్కూల్ కి వెళ్తుండగా దారిలో ఒక లారి వచ్చి అతనిని ఢీ కొంటుంది.

ఆ కుర్రాడు అక్కడికక్కాడే చచ్చిపోయాడు. తరువాత అందరు దేవుడి దగ్గరికి స్వర్గానికి లేక నరకాని వెల్తాడు అనుకుంటారు. కానీ అదంతా తప్పు. చనిపోయాక అందరూ ఒక కొత్తప్రపంచనికి వెలతారు. సంజయ్ కూడా అక్కడికే వెళ్లాడు. సంజయ్ అక్కడ చాలా వింతలు చాలా విషయాలు తెలుసుకుంటాడు. అక్కడ చాలా సాహసాలు చేస్తాడు. తనకు నచ్చినట్లు బ్రతుకుతాడు. చెప్పాలంటే అతడు ఒక సూపర్ మాన్ లా అక్కడ జీవితం సాగుతుండగా ఒక రోజు ఒక అద్భుత దృశ్యాన్ని చూస్తాడు. అలా చూస్తుండగా అతను నిద్రలేస్తాడు. అప్పుడు ఇతను అనుకొంటాడు ఇదంతా కల అని. పక్కన ఉన్న దేవుడి బొమ్మను చూస్తాడు. అప్పుడు ఇతనికి అర్ధం అవుతుంది. దేవుడిని కోరుకుంటే దేవుడు కలరూపములో నాకు ఒక మంచి కథ ఇచ్చాడు అని. ఇప్పుడు సంజయ్ కలలో వచ్చిన విషయాలను కథగా రాసి స్కూల్ లో ఇచ్చాడు. సంజయ్ కి బహుమతి వచ్చింది. అప్పటినుంచి దేవుడిని నమ్మటం మొదలుపెట్టాడు. ఈ కథ ద్వారా- ఎవరి శక్తిని తక్కువగా చూడకూడదు అది దేవుడైనా మనిషి ఐనా అని తెలుస్తుంది.

ఎ. గోవిందరాజు, బి.ఎ. టిహెచ్ పి

## స్వాతిముత్యం - వెలకట్టలేని ఓ ఆణిముత్యం

ఓ స్వాతి!
నీవే నా జీవన జ్యోతి!
నువ్వు ఒక ఇంద్రలోకం నుండి దిగివచ్చిన ఇంతి!
నీ నవ్వులో దాగి ఉంది ఏదో తెలియని కాంతి!
నీతో ఉంటే చాలు ప్రతీరోజు సంక్రాంతి!
నీతో మాట్లాడుతుంటే ఏదో తెలియని అనుభూతి
నా పై చూపవా! నువ్వు కొంచెమైనా సానుభుతి
నీవు పెంచాలి మన భారతదేశ ఖ్యాతి
నీపేరు కావాలి ప్రపంచ ప్రఖ్యాతి
నీ కళ్ళలోకి చూస్తుంటె పోతుంది నా మతి
నీ వైపు చూడాలంటే కావాలా నీ అనుమతి
నేను కావాలి నీ జీవిత అధిపతి
మనం కలిసి సంపాదించాలి చాలా పరపతి
ఇది జరగాలి అని కోరుకుందాం– దయచూపవా ఓ గణపతి
ఓ స్వాతి
నువ్వు లేకుంటె నా మనసంతా ఏదో తెలియని వెలితి

సిహెచ్. శివరాం
మొదటి ఎమ్మెస్సి ఎనలిటికల్ సైన్స్

## బలం లేదు కానీ బాధ్యతలు ఎన్నో....

గళం విప్పలేక నేను
కలంపట్టి
కాగితాన్ని కవితగా ఎక్కుపెట్టి
విసురుతున్నాను.
పట్టులేని జీవితం కోసం
పట్టుబట్టి కాలంలో కొట్టుమిట్టాడుతుంది
నా హృదయం
కళ్ళుతెరిస్తే కరిగిపోయే
కలలు కావు నావి.

భుజాలు బరువెక్కుతున్న
కళ్లు భోరున విలపిస్తున్నా
బ్రతుకు బోధన నేర్చుకుంటూ
అనంతంలో నాకే తెలియని
అందం కోసం పాకులాడుతున్న
జీవనం లేని ఈ చిన్ని జీవితంలో
ఎన్నో ఆటుపోట్లు

వెన్నుపోటు పొడిచి వెన్నపూసిన పరిచయాలు
అనుభవాలు ఎన్నో
మంచిగా మచ్చికచేసుకుని ముంచిపోయిన మొసలికన్నీళ్ళు ఎన్నో
బంధాల ముగులు, అబద్దాల అప్పులు మిగిల్చిన పస్తుల రాత్రులు ఎన్నో
ప్రేమ పంచిన మనసుకు మంగుకొట్టిన రంగులు ఎన్నో
వేరుచేసి వెనక్కి చూసి ఎగతాళి చేసిన వేషాలు ఎన్నో
ఆస్తులు లేవుకానీ ఆప్తులు ఎందరో
వారి అందరి ప్రేమ యజమానిని
ధనవంతుణ్ణి కాదు కాని
ఎందరో ప్రేరణనకు ధన్యుడిని నేను

కష్టాల కడలి కష్టానికి చేరేది ఎప్పుడు అని
గుండెలు ఎక్కుపెట్టి ఊపిరి బిగబట్టి వేచి చూస్తున్నా
ఆవేశము ఆరాటము కాదు
అలసిపోయిన మనస్సు బ్రతికేటందుకు చేస్తున్న పోరాటం.

P. Sunil

3rd M.P.C EM

## నేటి సమాజం

జీవితం అంటే పోరాటంతో కూడుకున్న
విజయం అనుకుంటూ బ్రతుకుతున్నారు
జీవితం అంటే బ్రతికుండటం, బ్రతికించటం
అని మరచారంతా
ఏం నేర్పాలి రేపటి తరానికి ఈ సమాజం?
మానవత్వాన్ని మాయచేసి ముందుకెళ్లటమా?
వావివరసలు మరచి బరితెగించటమా?
సంస్కృతి సంప్రదాయాలు విడిచి
సంపాదించటమా?
ఏం నేర్పాలి?
అంతా సమాజం మారిందంటున్నారు, సమాజం ఎప్పుడూ
మారలేదు మనమే అభివృద్ధి పేరుతో సమాజాన్ని మార్చేస్తున్నాం
అద్దానికి మరకలు ఉంటే
తుడవాల్సింది మన ముఖం కాదు
ఒక్కసారి ఆలోచిద్దాం...

ఈ అభిషేక్
మొదటి బిఎ. హెచ్ ఇ పి

## అమ్మ

ఈ సృష్టిలో ఉలి సుత్తిలేకుండా
ఒక అందమైన రూపాన్ని చెక్కిన
అమృత మాత అమ్మ

నవమాసాలు నీ గర్భగుడిలో
నన్ను మోయటమే గాక
మరణం అంచువరకు వెళ్ళి నాకు
జన్మనిచ్చిన నీకు ఏమిచ్చి రుణం తీర్చుకోను...
అమ్మ
చిరునవ్వుకు మరణం లేదు
సిరిమువ్వకి మౌనం లేదు
అలాగే నీ త్యాగానికి అంతులేదు
అమ్మ....

ఈ అభిషేక్
మొదటి బిఎ. హెచ్ ఇ పి

## ఆస్ట్రొనమర్

అది క్రీశ 3051. "టెక్నాలజీ తారాస్థాయికి వెళ్ళాక, మనిషి నక్షత్రాల్ని చేరుకొని, విశ్వంలో తన ఉనికిని విస్తరించిన సమయం. ఇంకా కొత్తగ్రహాలు, కొత్త గెలాక్సీలను కనుక్కోవాలని బాగా అన్వేషిస్తున్న సమయం.

ప్రభా కొత్త విశ్వాలను కనుక్కునే గొప్ప ఖగోళ శాస్త్రవేత్త (అస్ట్రానొమర్). చాలా విశ్వాలు ప్రయాణించి, మనుషులు బ్రతకడానికి అనువైన కొత్తకొత్త గ్రహాలు ఎన్నో కనుక్కొనే, ధైర్యమైన సాహసాలు చేసే వ్యక్తి.

ప్రభా చాల చిన్నతనంలోనే తల్లిని కోల్పోతాడు. తనను మొత్తం వాళ్ల నాన్నే చూసుకునేవారు. అలాంటిది ఒకరోజు వాళ్ల నాన్న తనను వదిలేసి వెళ్ళిపోతారు. అసలు ఏం అయిందో, ఎక్కడికి వెళ్లారో తెలియదు. ప్రభాకు వాళ్ల నాన్నతో కొన్ని జ్ఞాపకాలు మాత్రమే ఉంటాయి. తను నిద్రపోయే ప్రతిసారి తన కలలో ఒక చైన్, ఒక నాణెం, ఒక పటం కొన్ని పత్రాలు కనిపిస్తాయి.

ప్రభాకూడా వాళ్ల నాన్నలానే ఒక ఆస్ట్రానొమర్ అవుతాడు. తను ఎంత గొప్ప ఆస్ట్రానొమర్ అంటే, ఎలాంటి కష్టమైన పనినైనా పరిష్కరించుకొని వస్తాడు. స్వీటీ (అనుష్క) ఒక గొప్ప శాస్త్రవేత్త. ఈమె పని ఏంటి అంటే మనుషులు బ్రతకటానికి అనువుగా లేని గ్రహాన్ని అందరూ బ్రతకడానికి అనువుగా మార్చడం.

ఒక రోజు కొందరు ఉన్నత ప్రభుత్వాధికారులు- ప్రభాని స్వీటీని ఒక సమావేశనికి పిలుస్తారు. వీళ్ళిద్దరిని సెక్టార్ 7 కి వెళ్ళమంటారు. అక్కడ మనుషులు జీవించడానికి అనువైన గ్రహాన్ని కనిపెట్టి, దన్ని మనుషులు బ్రతకడానికి అనువైన విధంగా చేయమని వీళ్ళిద్దరికీ చెప్తారు. స్వీటీని అక్కడికి తీసుకెళ్ళే సత్తా ప్రభాకి మాత్రమే ఉంది. అందుకే వీళ్ళిద్దరికి ఈ పనిని అప్పగిస్తారు.

ప్రభా స్వీటి ఇద్దరు సెక్టార్ -7 బయలు దేరతారు. అలావెళుతున్న సమయంలో, ఒక గుర్తుతెలియని గ్రహం వైపు వెళ్ళి అక్కడ క్రఆష్ లాండ్ అవుతారు. ఇద్దరు స్పృహ కోల్పోతారు. అప్పుడు ప్రభాకు తనకు వచ్చే కలలు అవే ఇంకా ఎక్కువగా వస్తాయి.

ఇద్దరికీ స్పృహ వచ్చిన తరువాత, ప్రభా తనకు అంతా తెలిసినట్టుగా ఎక్కడికో స్వీటీణి తీసుకెళతాడు అదిచూసిన స్వీటి ఆశ్చర్యపోతుంది.

తనకు ఎలా ఈ ప్రదేశం తెలుసు అనుకుంటుంది. అలా వెళుతుండగా, ప్రభా ఒక ప్రమాదంలో చిక్కుకుంటాడు. స్వీటీ ప్రభాని కాపఆడుతుంది. తరువాత అక్కాడ ప్రభాకు ఒక అస్థిపంజరం కనిపిస్తుంఇద్. ఆ అస్థిపంజరానికి ఉన్న ఒక చిఅన్ కనిపిస్తుంఇద్. అది చూసి ప్రభా చాలా బాధపడి, కన్నీళ్ళు పెట్టుకుంటాడు. స్వీటి ఎం అయ్యింది అని అడుగుతుంది. ప్రభా ఆ అస్థిపంజరం వైపు చూస్తూ, తను మా నాన్న- నేను ఇంతకాలం తనకోసమే వెతుకుతున్నా, ఇలా కనిపిస్తాడు అనుకోలేదు అని బాధపడటాడు..

తరువాత ఆ అస్థిపంజరం చేతిలో చిన్న బాక్స్ ఉంటుంది. దాన్ని ప్రభా చూసి, తీస్తాడు. ఆ బాక్స్ లో కొన్ని ఎలియన్స్ బొమ్మలు ఉంటాయి. దానిని ఎలా ఐనా ఆఫీసర్స్ కి చూపించాలి అని వాళ్ల గ్రహానికి వెళ్ళడానికి, వాళ్ళ అంతరిక్ష నౌక దగ్గరికి వెళుతుండగ,అ కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు వీళ్లపై దాడి చేస్తారు. ప్రభా, స్వీటీ దగ్గర ఆయుధాలు లేకపోవడం వలన వాళ్ళని అడ్డుకోలేకపోతారు. అప్పుడు అక్కాడికి ఒక వ్యక్తి వచ్చి ప్రభా మరియు స్వీటిని కాపాడతాడు. ఆ కాపాడిన వ్యక్తి పేరు టోనీ.

టోనీ, ప్రభావాళ్ళ అంతరిక్ష నౌకను బాగుచేసుకోవడానికి సహాయం చేస్తాదు. ఆసమయంలో ప్రభాకు అనేక కొత్త విషయాలనుగురించి నేర్పిస్తాడు. వాళ్ళు తిరిగి వెళిపోతుండగా, టోనీ తాను ఒక ఏలియన్ అని చెప్తాడు. వాళ్ళని ఈ గ్రహం మీదకు వచ్చేలా చేసింది తానే అని చెప్తాడు. ప్రభాతో- మీ నాన్న ఆ బాక్స్ ని కాపాడటం కోసం తన ప్రాణాన్ని వదిలేసాడు, అంటే అందులో ఏదో ఉంది అని టోనీ అంటాడు. ఆఖరికి టోనీ-ప్రభాకు ఒక స్క్రోల్ ఇస్తాడు. దాన్ని చూసి ప్రభా ఆశ్చర్యపోతాడు. ఆ స్క్రోల్ క్రిందపడి దొర్లుకుంటూ స్వీటీ కాళ్ల దగ్గర ఆగుతుంది. దానిని స్వీటీ తీసి చదివి, ప్రభావైపు చూస్తూ తరువాత ఏంటి? అంటుంది.....

కె. సాయి వినోష్
మొదటి బిఎ. హెచ్ ఇ. పి

పుస్తకం వ్యక్తిత్వ వికాసానికి దర్పణం
పుస్తకం అజ్ఞానపు అడవిలో దారిచూపే దిక్సూచి
పుస్తకపఠనం మేధో సంపత్తికి ఆయుధం
అలాంటి పుస్తకం ఎక్కడో ఒక మూలన అలమారులో పడిపోయింది.
మనసు పొరల్లో అణిగిపోయిన ఆ పదాలను తట్టి లేపి నడిపించి చూడాలి.
కుట్లు పడిన ఆ పుస్తకాన్ని లేపుకొని ఆకాశంలో ఎగరగలవేమో చూడాలి
ఎండిపోయిన చెవులకు ఆ పదాలు వినబడుతున్నాయి.
కరువు తర్వాత వచ్చే చినుకంత స్వచ్ఛంగా ఉంటాయి ఆ పదాలు
మరిచిపోయిన వానకాలాన్ని ఆకాశం మళ్ళీ చదువుతుంటే ఎంత బాగుంటుందో
ఈ నిశ్శబ్ద ప్రపంచం లో విత్తనాలుగా మళ్లీ మొలకెత్తాలని ఉంది
నాకు మాటలు నేర్చుకోవాలని ఉంది,
బడిలోను, పిల్లల్లోను, చరిత్ లోను వినిపించే ఆ పదాల కోసం
నాకు మరలా మూగబోయిన అక్షరాలను చదవాలని ఉంది.
అక్షరం మాసిపోలేదు,
కాలం కొలిమి మంటల్లో కాలిపోతుంది అంతే..
అక్షరాలు కు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చి
అక్షర పఠనం చేయాలని ఉంది...

వినయ్

## అద్భుత స్థాపన మా కళాశాల

పచ్చిక మాకు ఊపిరి
చదువే మాకు ఆయుధం
ఆయన ఒక మేధావి
అధ్యాపకులు ఆయన ఆధీనం
విద్యార్థులు ఆయనకు స్వాధీనం
అక్కడ ఒక ఆటల జమిందారు
చెమటే వారికి సౌందర్యం
అలసటే వారికి మార్గం
చదువులు చెప్పే దేవాలం మా కళాశాల
పుస్తకాలే దైవాలు మాకు
కంప్యూటర్లతో విద్యాబోధన మాకు
ఆచరణాత్మకమైన జ్ఞానం మాది
వర్చువల్ తరగతులు మా విద్యా విధానం
రసాయినాలతో విజ్ఞానప్రయోగం
నడతతో పాటు నడకకొలత మాది
గొప్పనేర్పరులు మా అధ్యాపకులు
విద్యార్థిని ఉత్తమస్థానంలో నిలబెట్టే పరీక్ష విభాగం మాది
అగన్యమైన పూర్వవిద్యార్థుల చేయూత మాకు వైభవం
మేము విద్యార్థులం, ఒకరికొకరు ఎప్పుడూ తోడు నీడా
మమ్మల్ని దేశ సరిహద్దుల దగ్గర నిలబెట్టే శిక్షణ స్థలం మా కళాశాల
పరిశుభ్రత మాకు మారుపేరు
విశాలమైన ప్రాంగణం మాది
వేదాలనుంచి మొదలుకొని చరిత్రకెక్కిన రాజుల శాస్త్రవేత్తల
ఎన్నో గొప్ప పురస్కారాలు అందుకొన్న మహామహుల
జీవిత గాథలను దాచుకొన్న సువిశాల గ్రంథాలయం మాది
సాంస్కృతికతకు పెట్టింది పేరు మా కళాశాల
శాస్త్రీయ నృత్యానికి ఒక భంగిమ మా కళాశాల
దేశాధ్యాత్మికతకు పట్టుకొమ్మ మా కళాశాల

జానపదుని జాబు మా కళాశాల
పెన్సిల్ మాకు ఒక చిత్రకారుడు
పాశ్చాత్మికతలో నిమగ్నమై ఉంటాం మేము
వేదిక వేషధారణ మా ప్రదర్శన
మూకీలకు మేకులు మేంఉ
వివిధ కృతుల్లో వినిపించే సత్తా మాది
శబ్దం ఒక వాయిద్యం మాకు
ఒక కంఠం నుండి ఎన్నో కంఠాలు చేయగల ప్రావీణ్యం ఉంది
గేయగీతాల్లో ఇమిడిపోయి ఉంటాం మేము
సాహిత్యానికి ఒక మేలు కొలుపు మా కళాశాల
యత్న ప్రయత్నాలకు ఆటవికులు మా విద్యార్థులు
ఉపవాసంతో ఉపన్యాసాలు చేయగల శక్తిమాది
చర్చా ప్రతివాదనలకు నిత్యం సిద్ధం మేము
ప్రశ్న వినోదం ఒక విలాసం మాకు.
మా చేతితో ఈ ప్రకృతి అందాలను కాగితాలమీద
నిక్షిప్తం చేయగలం
ఒక నిముషంలో అనేక విషయాలను ఆలోచించే మెదడుతో
గొప్ప వ్యాఖ్యానం చేయగల దీటులం మేము
కొత్తవిషయాలతో మాట్లాడే వాక్చాతుర్యం మాది
పీఠికాపురాధీశుని అందమైన అవిష్కరణ మా కళాశాల
నూతనాన్ని నైతికంగా మార్చే శక్తి మా కళాశాల
మేమెరుగని విషయ విశేషాలను మాలో నింపి
ఎందరినో నిష్ణాతులను చేసి విశిష్టాస్థానాలలో నిలబెట్టి
ఎంతో గర్వంతో విద్యకు కొత్తరూపాన్ని చూపిన మా పి.ఆర్. కళాశాల

పలివెల పవన్ కుమార్
మూడవ బి.వోక్.

## “శ్రీశ్రీ” కవిత్వ చమత్కారం - సంస్కారం

డా,, టి.ఆశీర్వాదం
ఆంధ్రోపన్యాసకులు
పి.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అ),కాకినాడ.

---

మార్పుకు మొరాయించిన వృద్ధ ప్రపంచానికి నెత్తురూ కన్నీళ్లు కలిపి కొత్త టానిక్ తయారు చేసిన శ్రీశ్రీ తన కవిత్వంలో బుద్ధిని వివేకాన్ని కళా నిబంధనల్ని మించిన ఏ అంతరాళానికో తాకే మహామానవ సంస్కారాన్ని, శబ్దాల్ని అధిగమించే చైతన్యంగా ప్రసరింపజేశాడు. హృదయం నుండి హృదయానికి ప్రసరించే హృదయభాష శ్రీశ్రీ కవిత్వంలో అంతర్ బహిర్ యుద్ధారావం చేసింది.

శబ్ద చమత్కారాల పరిధి దాటి అర్ధచమత్కారాల అవగాహన శ్రీశ్రీ కవిత్వంలో యుగచైతన్యమై ప్రవహించింది. ఈ క్రమంలో సాంప్రదాయక యజ్ఞోపవీతం, విప్లవగీతంగా అభివృద్ధి చెందింది. విరుద్ధాంశాలు వికాస దశలుగా మారిపోయాయి. “యముని మహిషపు లోహ మంటలు” మృత్యుభీతిని ముందుకు తెచ్చినా, “పుడమితల్లి పురిటి నొప్పులు”, “కొత్త సృష్టి”ని సాధించి పునర్జన్మను పూరించాయి. చైతన్యానికి చావులేదని ఆత్మవిశ్వాసం ప్రకటించింది.

దుఃఖితలోకంలో శ్రీశ్రీ భవభూతి శ్లోకాల్ని ఉచ్చరిస్తూ కరుణను వీరం చేశారు. పీడిత ప్రపంచంలో కవిత్వం చైతన్యమైంది. తోసుకువస్తూన్న ప్రజాస్వామిక యుగానికి నవ్యకవిత్వ నిర్వచనం వికాస సంచలనమైంది.

ఫ్యూడల్ సమాజంలో నిస్త్రాణ ఎక్కువ – నిరాశ మక్కువ జీవితం శాపగ్రస్తం గానో లేక వరప్రసాదంగానో వ్యక్తి ప్రమేయం లేకుండా సాగిపోయే విధి విశేషం - ఈ కదలని భావజాలాన్ని కదలించడానికి శ్రీశ్రీ “పరిపూర్ణపు బ్రతుకు” ఆశయాన్ని కవిత్వంలో యుగకర్తవ్యంగా దట్టించాడు - బతుకును మున్ముందుకు తోసే విముక్తి గీతం ప్రపంచ పద్మవ్యూహంలో తీరని దాహమైంది- అది కుక్కపిల్ల దైన్యాన్ని అగ్గిపుల్ల తిరుగుబాటును యుగధర్మంగా నిర్వచించింది – సహస్రవృత్తుల సమస్త శక్తులూ ‘తల్లిపేగును’ పతాకంలో ధరించి విముక్తి యుద్ధం చేశాయి.

ప్రపంచ ద్వంద్వాలను, వైయుక్తిక జీవన సాఫల్య వైఫల్యాలను బొమ్మ కట్టిస్తూనే శ్రీశ్రీ విలువల్ని సమాజపరంగా బేరీజువేసి వర్గనైజం చాటారు. - అనితర సాధ్యమైన వర్గవిభజన చమత్కారంలో కవిత్వం మానవత్వం అయింది – మానవత్వం యుగ చైతన్యమయింది.

"శీర్షిక" సమస్యాపూరణం కావడం శ్రీశ్రీ కవిత్వ చమత్కారానికి పరాకాష్ట – పాద పూరణంలో ఒకే ఒక మాట "ఆః!" కవితామకుటంగా వైవిధ్యంతో తీర్పు చెప్పడం అద్భుతం..

నిప్పులు చిమ్ముకుంటూ
నింగికి నేనెగిరి పోతే
నిబిడాశ్చర్యంతో వీరు – అని అర్థాంతరంగా వదిలేసిన అనివార్య అభివ్యక్తి. పాదపూరణమై పతాక సన్నివేశం అయింది. ఆ అపూర్ణ భావాన్ని సంపూర్ణం చేసే ప్రక్రియలో-రసావిష్కారమే కాదు కావ్యా విష్కారమూ జరిగింది- మానవ స్వభావమూ — మెరిసింది- వర్గనైజమూ విరిసింది- ఇంతటి సీరియల్ కవిత్వ చమత్కారం, నభూతో నభవిష్యతి-సామాన్యుడు అసామాన్యుడై ఎదిగిపోతే నిప్పులు పోసుకుంటుంది స్వార్థ లోకం — నిబిడాశ్చర్యంతో నీల్గిన వృద్ధ ప్రపంచం దూసుకు పోయేతరాన్ని యుగాన్ని స్వాగతించలేని దుర్దశ –

వెత్తురు కక్కుకుంటూ
నేలకు నేరాలిపోతే
నిర్దాక్షిణ్యంగా వీరే.., అః... అంటూ

కసిగా తీర్పు చెప్పారు — బోల్షివిక్ విప్లవంలో సామాన్యులు చరిత్ర సృష్టిస్తే పాలకులు నిబిడాశ్చర్యాన్ని ప్రకటించారు. 1917లో ప్రపంచగతి మారింది. మానవుడు. నిర్ణేత అయ్యాడు- శ్రమ జీవనం విలువ అయింది.

స్వార్థవరుల కుట్రల ఫలితంగా ప్రపంచ స్వప్నం ప్రతీఘాత, విప్లవంగా సోవియట్ రష్యా పతనమవుతే కసిదీరా శత్రు ప్రపంచం ఆశ్చర్యంతో సోషలిస్టు సమాజాన్ని తిరస్కరించింది. రెండు దశల్లోనూ 'ఆః' ఒక్కటే – అలాగే వైయక్తిక వికాసంతో ఒకడు శిఖరాలు అధిగమిస్తే ఆమోదం తెలుపని శత్రు పక్షం ఆశ్చర్యం- సాహస జైత్రయాత్రలో ఏ యోధుడైనా నింగికెగిసిన నైజంలో పట్టుదప్పి నేలకు రాలిపోతే తథాస్తు అన్నట్లుగా ఆఃశ్చర్యాన్ని ఆశీర్వాదంగా ప్రకటించింది. స్వార్థ కూటమి అసూయపర్వంలో,

ఉద్థానపతనాల్లో వ్యక్తమైన 'ఆః' అనే అభివ్యక్తి ఒకసారి 'ఆశ్చర్యంగా' వ్యతిరేకతను ధ్వనింపజేసి విజయాన్ని తిరస్కరించింది. తిరిగి అదే అభివ్యక్తి వైఫల్యాన్ని విషాదాన్ని ఆమోదిస్తూ ప్రతీకార విజయాన్ని ఉద్ఘోషించింది. బొమ్మబొరుసుల్లాంటి సన్నివేశంలో జీవితాన్ని సమాజాన్ని బొమ్మ కట్టించడంలో ఎన్నుకోబడిన శీర్షిక 'ఆః'! పంక్తి ముక్తాయింపు మాత్రమే కాదు. వర్గ విచారాన్ని చాటి చెప్పే కవిత్వ చసత్కారం.

మార్క్సు మహర్షిగా శ్రీశ్రీని ఆవహించారు. లెనిన్ తపస్సు శ్రీశ్రీ అవగాహనను పెంచింది. స్టాలిన్ సేద్యం రాజీలేని పోరాటాన్ని నేర్పింది. కవితా కృషీవలుని కలల పంటలో "కవితా ఓ కవిత" మానవత్వ మమేకత్వానికి సంబోధన అయితే "దేశ చరిత్రలు" ప్రాపంచిక దృక్పథానికి దిగ్దర్శనాలయ్యాయి.

చరిత్ర చెప్పడం చరిత్రరాయని విజ్ఞత – చరిత్రను వ్యాఖ్యానించడం దార్శనికుని అంతఃకరణ – అది కవి సమయాన్ని వెలిగించే యుగ బాధ్యత — కాలం గుణపాఠాన్ని తీసే రాజనీతి.

రణ రంగం కాని చోటు
భూ స్థలమంతా వెదకిన దొరకదు
గతమంతా తడిసె రక్తమున
కాకుంటే కన్నీళ్ళతో

ఒక బుద్ధుడు చెప్పాల్సిన మాటను శ్రీశ్రీ చెప్పాడు.– ఒక జీసెస్ ఉద్బోధించాల్సిన అంతఃకరణను శ్రీశ్రీ పలికించారు – ఒక చరిత్రకారుడు ఒక తత్వవేత్త ఒకటై తమని తాము పుటం పెట్టుకుని సాధించిన చరిత్ర తీర్పు ఇది, పరపీడన పరాయణత్వానికి కారణం తీసిన జ్ఞాన సిద్ధాంతం ఇది. శబ్ద విన్యాసాల్లో అర్థగౌరవాల్ని యుగపరిమితిని దాటించి చెప్పిన కవి సమయ సాక్షాత్కారం ఇది.

శ్రీశ్రీ వ్యాఖ్యాత మాత్రమేకాదు యుగవివేకంతో మమేకం చెందిన బోధకుడు – అందిన చరిత్రలో అందని దృక్పథాన్ని సాధించిన కాలజ్ఞాని శ్రీశ్రీ.

పరస్పరం సంఘర్షించిన
శక్తులతో చరిత్రపుట్టెను —

ఈ మాటల ద్వారా శ్రీశ్రీ చరిత్ర గతుల్ని నిర్ధారించే పరిష్కర్త అయ్యాడు.

శ్రీశ్రీ కవిత్వ పన్నివేశాల్లో కొత్త కవి సమయం బుద్ధి చమత్కారంగా దూసుకువస్తుంది. జీవితం సమాజంగా విస్తరిస్తుంది.

శనిదేవత రథచక్రపు టిరుసులలో పడి నలిగిన దీనుల్ని హీనుల్ని ఉద్ధరించే ప్రవక్త రూపం మాత్రమే దాల్చలేదు. శ్రీశ్రీ కవి సమయం – "ఏడ్వకండి ఏడ్వకండి" అంటూ దగాపడిన తమ్ములతో సంఘటితమై "సాధుసత్వపు సోదరత్వపు సాధు సత్యం జయించాల" ని అక్షరయుద్ధం ప్రకటించింది సంఘీభావ సంస్కారం.

ఈ లోకం మీదే నండి
మీ రాజ్యం మీరేలుకోండి

అంటూ ఎవరి హక్కును వారికి చూపాడు — ఎవరి యుగకర్తవ్యాన్ని వారు పూరించుకునేట్లు చేశాడు. పీడితులు తాడితులు అనాథలు అన్నార్థులంతా "దగాపడిన తమ్ముళ్లు" అని చాటాడు- ఒక క్రమ వికాస చైతన్యంగా శ్రీశ్రీ సంస్కారం మహాప్రస్థానం చేసింది. విముక్తిని సాధించింది.

"నిన్న వదలిన పోరాటం
నేడు అందుకొనక తప్పదు"

అని చెప్పడం. కమిట్‌మెంటును గుర్తు చేయడమే కాదు - విలువల పోరాటం నిరంతరతను, జాగరూకతను, నిర్మాణాన్ని సంఘటితత్వాన్ని ఏమరుపాటు లేకుండా అందుకోమని స్ఫూర్తినివ్వడం, ఒక చారిత్రక బాధ్యతను నిర్వర్తించడం - శ్రీశ్రీ కవి సమయాలన్నీ వేరువేరు అంశాల కింద వైవిధ్యంగా కనిపించినా అన్నీ ఒకే శీర్షికగా సమన్వయాన్ని సాధించి మానవ విప్లవమహాప్రస్థావాన్ని చేపట్టాయి. శ్రీశ్రీ వస్తు వైవిధ్యంలో లక్ష్యసాన్నిధ్యం కనబడుతుంది. - వైరుధ్యాల మధ్య వికాస పోరాటం ప్రజ్వరిల్లుతుంది.

దైనందిన సంఘటనల నుండి మానవీయమైన అంతఃకరణను వెలిగించడానికి కారుణ్యసన్నివేశంగా హాస్యాన్ని వ్యంగాన్ని అభివ్యక్తి మాధ్యమంగా తీర్చిదిద్దాడు. విజయవంతమైన బుద్ధివైశిత్య కళతో దైన్యాన్ని ధీశక్తిగా కరుణను కర్తవ్యంగా, హాస్యాన్ని శత్రువు దమననీతిగా మలచడంలో చార్లీ చాప్లిన్ కళను రాజకీయం చేశాడు-

దోపిడి పిడనను అణచివేతను ప్రతిఘటించే నిశ్శబ్ద బుద్ధికుశలత "ది గ్రేట్ డిక్టేటర్" . హిట్లరును నిద్రపోనీయలేదు. - మనిషిని యంత్రంగా మార్చే యాంత్రిక సంస్కృతిని అభివృద్ధి అనబడే దోపిడికి ఆధునీకరణను చాప్లిన్ "మాడర్న్ టైమ్స్" బండారంలో బయట పెట్టాడు. విషాదాన్ని హాస్యం చేసి విముక్తిని సాధించడం చాప్లిన్ అభినయ చమత్కారం - శ్రీశ్రీ దాన్ని పుణికి పుచ్చుకుని "విదూషకుడి ఆత్మహత్య"ను సాంఘిక "చతురస్రం" చేశాడు.

అగుపించనిదేదో ఒక
ఆత్మ పదార్థం కలదట
అన్నీ పోవచ్చు గాని
అది మాత్రం చావదట
ఇది శేష ప్రశ్నల సారం — హేతుతత్వం-
జన్మల కర్మలనీ

చాల దూరం వెళ్లిన
ఆలోచనలన్నీ ఈ
ఆత్మ చుట్టూ అల్లినవే

"విరక్తి ఒక్కటే ఈనాటి జీవితం మిగిల్చింద"ని చెబుతూ నిర్వేతుకతను నిలదీశాడు.– ఈ బుద్ధిగత ప్రాశ్నికతలో ఒక సునిశితమైన సత్యాన్వేషణ విజయం కనిపిస్తుంది. ఒక ప్రజాస్వామిక పరివ్రాజకుడు కింకర్తవ్యాన్ని బద్దలు కొడుతూ "సంఘం శరణం గచ్చామి"ని నిర్ధారిస్తాడు.

మాటలతో పరాచకాలాడిన శ్రీశ్రీ ఎప్పుడూ శబ్ద చమత్కారానికి బందీకాలేదు. చాటువుల సాంఘిక సంస్కారం, శతకాలు ఆత్మ బోధ శ్రీశ్రీ కి "సిప్రాలి" ని రాసేట్లు చేసింది.

ఈ ప్రకృతి గాఢరహస్య మెరుగలేక
చంచల మనస్కత బరిభ్రమించునాకు
విశ్వపథముల నడయాడి వేసరిలురు

శ్రీశ్రీని ఆత్మాశ్రయ ఘోషనుండి జనాశ్రయ భాషలోకి నెట్టింది. వందకందాలు రాయాలనే ఉత్కంఠ శ్రీశ్రీ కవిత్వ చమత్కారాన్ని స్థానికం చేసింది.

అందంగా మధురస, ని
ష్యందంగా పటిత్వ హృదయ సంస్పదంగా
నందాలోకనంద రచిం
చిందికి మనసయ్యె నాకు సిరిసిరిమువ్వ..

శ్రీశ్రీ ని సిరిసిరిమువ్వగా సరళం చేసిమకుటంగా మార్చుకొని ఆత్మబోధలో యుగచింతను చేశాడు.–

మళ్లీ ఇన్నాళ్లకి, ఇ
న్నేళ్లకి పద్యాలు రాయుటది ఎట్లన్నన్
పళ్లూడిన ముసలిది, కు
చ్చిళ్లు సవరించినట్టు సిరిసిరిమువ్వా!

వయసు మళ్లాక అందాల్ని అలరిస్తున్నందుకు తనపై తానే జోకు వేసుకుని కందాల వృద్ధాప్యాన్ని దాని అందచందాల ఆప్రాసంగికతను పరోక్షంగా ముందుకు తెచ్చాడు కవిత్వ చమత్కారంగా శ్రీశ్రీ –

ఏమైనా కొత్తవిరాశావా? అని చంపేవాళ్ల కోసం "జీవన్మృతి"గా కందాల్ని సిరిసిరి మువ్వలుగా పలికించాడు – కందాలు రాయడానికి పందిని చంపాల్సిన పనిలేదని షరతులు లేని అందాలే తన కందాలని పేర్కొన్నాడు.

శ్రీశ్రీ వ్యంగ్య చిత్రాల్లో వ్యాఖ్య పద్ధతి విరాట్ రూపం ధరిస్తుంది. తెలుగు ఇంగ్లీషులు కలిసిపోతాయి – జీవితం, సంఘం రాజకీయం కలగలిసి కావ్యాలవు తాయి — శబ్ధం వ్యంగ్యమవుతుంది — వ్యంగ్యం వ్యాజ్య మవుతుంది – వ్యాజ్యం వ్యాఖ్య అవుతుంది, వ్యాఖ్య జీవిత సారమవుతుంది – జీవితం సామాజిక విశ్లేషణ అవుతుంది. సిప్రాలి అనగా సిరిసిరిమువ్వ పద్యాలు, ప్రాసక్రీడలు, లిమిరిక్కులు వగైరాలు ప్రత్యక్ష వ్యాఖ్యానం అవుతాయి. ఈ కవితా కార్టూన్లు ఫ్యూడల్ వికారాల్ని, పెట్టుబడి దారి దుర్మార్గాల్ని, ప్రజాస్వామ్యంగా చెలామణి అయ్యే ధరస్వామ్యాన్ని, మార్పు కడ్డంగా నిలిచే సాంప్రదాయాల్ని తూర్పారబడుతూ సోషలిస్టు సమాజాన్నిఆకాంక్షిస్తాయి.

అవురా శ్రీరంగం శ్రీ
నివాసంరావూ బలీ మనిషివే, ఒక నీ
'కవితా వాద్యం' చాలిం
చివెళ్లి పొమ్మనకు నన్ను సిరి సిరి మువ్వా

"కవితా వాద్యం" అనే ప్రయోగం కవితా వ్యాసంగానికి బదులుగా వచ్చిన విశేషం. –ఛందోనియమాల్లో దూరిన శబ్ద ఘోష – మాటల గారడీలో శ్రీశ్రీ అర్ధలీరుడు — ప్రమోజన పారీణుడు.

కుకవి నిందలేదు — సుకవుల స్తుతులు కనిపిస్తాయి. తెనాలి రామకృష్ణుని ధ్వని రాజ్యసార్వభౌమునిగా స్తుతించాడు చౌడప్పను కూచిమంచి జగ్గకవిని ఇష్టదేవతా ప్రార్ధనలో చేర్చాడు.

శ్రీశ్రీ కవిత్వ చమత్కారం ఆధునిక సాహిత్యంతో మారుమోగిన పాత్రల్ని తలపడం కొత్త కవిసమయం.

ఎన్నాళ్లీ అస్వతంత్ర హీనస్థితి! ఇం
కేన్నాళ్లి వైఫల్యం? — వాటి చెన్నపట్నం తెలుగువారి దుస్థితి.

ఈ తెలుగుపట్నం యదాస్థితిగా తోస్తుంది తన శతకానికి ఫలశ్రుతికూడా చెప్పాడు ఆధునిక రీతిలో శ్రీ శ్రీ----..

ఈ శతకం యెవరికైనా
చూసి చదివి వ్రాసిపాడి సోగసిన,సిగరెట్
వాసనలకు కొదవుండదు

శ్రీశ్రీ కరుణ బలిమివలన సిరిసిరిమువ్వా!

సాగసిన, శ్రీశ్రీ కరుణ అనే ప్రయోగాలు గమనార్థాలు –

శ్రీశ్రీ ఇంగ్లీషు ప్రాసక్రీడలు కందాల్లో అందాలైనాయి.– అందులో శరీర మాధ్యంఖలు ధర్మసాధనం దూరింది పరకాయ ప్రవేశంలా గోల్డ్ వ్యామోహం చెడ్డది.

మైల్డ్ వ్యాయామం శరీరమాద్యం ఖలుణ చైల్డ్ వ్యాపారం కూడదు.

ఓల్డు ఫ్యూలను హోల్డు చేయకుండుముర జరూ–

దోచేసే వాళ్లను చూస్తూ వూరుకుంటే కంచె చేను మేసినట్లవుతుందని హెచ్చరించాడు. రామాయణాలు మళ్లీ మళ్ళీ రాయడంకన్నా "రామకోటి" రాయడం మేలన్నాడు – విశాఖ దోమల్ని పొగరెక్కిన 'రెక్కాను గులనడం" కొత్త పోలిక –

సిరిసిరి రావులం

చెల్లని పాపులం

మృత్యువు పరికిణీ

ఉతికే రేవులం

భగవంతుని ఊపిరితిత్తులం

ఊరవేసిన ఉపనిషత్తులం

అగుపించని రేపటికత్తులం

ఆదేశాల వలలం

ఆక్రోశాల కలలం

ఊరవేసిన ఉపనిషత్తుల్లో మృత్యువుతో పోరాటం లేని దేవునితో ఆరాటం కనిపించినా 'అక్రోశాల కలలు" కర్తవ్య బోధ చేస్తాయి...

రాస క్రీడలు శృంగారానికి

రమ్యమైన ప్రాణం

ప్రాస క్రీడలు హాస్యానికి

పసందైన బాణం –

పసందైన బాణంగా ప్రాసక్రీడను రాసాడు శ్రీశ్రీ.

గిట్టని సందర్భాల్లో రాజకీయాల పొలరైజెషేన్ లో సోమసుందరం ఆరుద్ర, దాశరథి, సినారేలని తూకం వేసి తూలనాడుడు చమత్కారంగా కృష్ణశాస్త్రి, విశ్వనాధ్ లు వ్యంగ్యం చిత్రాల్లో వాక్యాలయ్యారు శివశంకలు తేలాయి. పత్రికల్ని ప్రసారమాధ్యమాల్ని అమెరికాని పెట్టుబడిదారి సంస్కృతిని ఎండగట్టాడు..

జాతీయ భాష కాగ సిరి

సంస్కృతి కెప్పుడు?
మరణించిన కళేబరం
మాట్లాడేదెప్పుడు.

సాంఘిక రాజకీయ విషయాల్లో తూర్పార పట్టడానికకే సింప్రాలి సంధించాడు. రోజువారి జీవితంలో తటస్థపడే ముఖ్యాంశాల్ని జల్లెడ పట్టాడు.

ప్రజాస్వామ్య పార్టీల్లో
ప్రజలకు తానెప్పుడు?
నేతిబీరకాయలోన
వేయి పుట్టినప్పుడు - ప్రజాస్వామ్య పక్షపాతిగా నిజమైన ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కోరుతూనే ప్రజాపక్షం వహించింది శ్రీశ్రీ కవిత్వ చమత్కారం.

ప్రపంచాన్ని చూడలేని
కవిత నిజం చూపదు
ఇసుకలోన తలదూర్చిన
ఉష్ట్ర పక్షి బాపతు -

ప్రాపంచిక దృక్పథం లేని కవితకు ప్రాసంగికత లేదని, అలా వచ్చేది ఉష్ట్ర పక్షి యదార్ధ జీతి అని కావ్యమీమాంస.

విప్లవ సాహిత్యం
పోయే దారి కంటక భూయిష్టం దాని ప్రధాన రసం బీభత్సం
దాని పునాది సాంఘిక యదార్థం
దాని ఆదర్శం వర్గ రాహిత్యం

అభ్యుదయ యుగచక్రవర్తిగా యుగకర్తగా శ్రీశ్రీ విప్లవ సాహిత్యోద్యమ ప్రవక్తగా నిలిచాడు. అతని శబ్దం సందేశం - అతని భావం సంస్కారం అతని చమత్కారం – యుగ చైతన్యం – సింప్రాలి శ్రీశ్రీ అద్భుత వ్యంగ్య చిత్రం -శ్రీ శ్రీ కవిత్వ చమత్కారం – సంస్కారం .

# Human Population growth and its impacts on environment

B. Ahmad Ali Baba, Lecturer in Zoology

The world's population is increasing by over 90 million people annually, with 93% of this growth occurring in developing countries. This trend is hindering their economic development and is linked to several environmental problems. Projections suggest that the world's population will reach 8 billion by 2025, 9 billion by 2040, and 11 billion by 2100. Population growth refers to an increase in the number of people on Earth. While our population size was relatively stable for most of human history, the availability of energy, food, water, and medical care led to rapid population growth through innovation and industrialization.

There are several reasons for population growth, including the spread of public health programs in developing countries, increased food production following World War II, and cultural preferences for male children. Poverty also leads some people to believe that having a male child will help their family.

Overpopulation has several environmental effects, including:

1. *Increasing extraction of resources from the environment*: The extraction of fossil fuels, minerals, trees, water, and wildlife, especially in oceans, often results in pollution and waste that harm the health of humans and other species, as well as reduce air and water quality.
2. *Increased burning of fossil fuels* for energy to generate electricity, transportation, and industrial processes: This leads to air, soil, and water pollution and depletion of the ozone layer.
3. *Increase in freshwater use* for drinking, agriculture, recreation, and industrial processes: Freshwater is taken from lakes, rivers, the ground, and man-made reservoirs.
4. *Increased fishing and hunting*: This reduces species populations and can also indirectly increase the number of species that are not fished or hunted if more resources become available for the remaining species in the ecosystem.

5. *Increased transport of invasive species*: The transport of invasive species can bring them into new environments where they outcompete native species. For example, many invasive plant species thrive along strips of land next to roads and highways.

6. *Transmission of diseases*: Densely populated areas can rapidly spread diseases within and among populations.

7. *Increased ecological impacts*: As populations increase, more land is used for agricultural activities to grow crops and support livestock. This results in land degradation, soil erosion, and desertification.

    *Land degradation* can be defined as any change in the land that alters its conditions or reduces its quality. Manmade activities like land clearing and deforestation, mining in forest areas, urban conversion of forest lands, bringing more land under cultivation, soil pollution, loss of organic matter in soils, alkalinization of soils, and salinity of water can lead to land degradation.

    *Soil erosion* occurs due to deforestation, overgrazing, industrialization, and desertification.

    *Desertification* refers to the conversion of productive lands into unproductive lands due to loss of topsoil by erosion. Erosion of the top layer of soil results in the loss of water-holding capacity, which ultimately leads to unproductive areas. Land degradation and soil erosion cause desertification.

In conclusion, the exponential growth of human population in the world has led to various environmental impacts, including the depletion of natural resources, pollution, land degradation, and the spread of diseases. While certain factors such as improved public health, food production, and cultural beliefs contribute to this population growth, it is essential to acknowledge the adverse effects it has on the environment. It is the responsibility of both individuals and governments to take necessary steps towards sustainable living and reducing the impact of human activities on the planet. By taking action now, we can ensure that future generations inherit a healthy and thriving planet.



S.K. సమర్ III MSAS

Please send your articles, poems, stories to this mail id

**collegemagazineprgc23@gmail.com**